తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : రడ్డం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

19 జూలై 2024

సంపుటి : 02

సంచిక : 45

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## డిఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

- కేసేసిన పదిమందిలో ఒక్కరు కూడా హాల్‌టిక్కెట్లు ఇవ్వరా
- ప్రశ్నించిన హైకోర్టు... ఆగస్ట్ 28కి వాయిదా

**తరంగాలు -హైదరాబాద్,**


డీఎస్సీ వాయిదా వేయాలంటూ హైకోర్టులో కేసు వేసిన పదిమందిలో ఒక్కరు కూడా డిఎస్సీ విద్యార్థులు కాదని తేలింది. వారు హైకోర్టుకు హాల్ టిక్కెట్లు అందించకపోవడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. డిఎస్సీ వాయిదాపై హైకోర్టు విచారణ జరిగింది. పదిమంది నిరుద్యోగులు పిటిషన్ దాఖలు చేశారు.నిరుద్యోగుల తరఫున సీనియర్

-మిగతా 2 లో



# దేశ చరిత్రలోనే అపూర్వ ఘట్టం





- రుణమాఫీతో 16 ఏళ్ల రాజకీయ జీవితంలో మరుపురాని రోజు
- రుణమాఫీకి పాసు బుక్‌నే కొలబద్ద...
- పదేళ్ల అధికారంలో రూ.21 వేల కోట్లు మాఫీ చేయలేదు
- సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం...
- నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ
- రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత
- వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతులతో రేవంత్ రెడ్డి మాటామంతీ

**తరంగాలు -హైదరాబాద్,**

ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారు.... రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-మిగతా 2 లో

## కవితకు ఎయిమ్స్‌లో పరీక్షలకు కోర్టు ఆదేశం



- జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు పొడిగింపు

**తరంగాలు-న్యూ ఢిల్లీ**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎయిమ్స్‌లో చికిత్స పరీక్షలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. అలాగే కవిత జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు మరోసారి న్యాయస్థానం పొడిగించింది. కవిత .అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి

-మిగతా 2 లో



## రుణమాఫీ నిధులను ఇతర అప్పులకు వాడొద్దు

- నిర్దేశించిన లక్ష్యం మేరకే ఉపయోగించాలి
- రుణమాఫీపై బ్యాంకర్లతో సమీక్ష
- బ్యాంకర్లకు డిప్యూటి సిఎం భట్టి సూచన

**తరంగాలు హైదరాబాద్,**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించాలని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. కేవలం వ్యవసాయ రుణాలను మాఫీచేస్తున్నందున వాటికే జమచేయాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల

-మిగతా 2 లో



## తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

-ప్రత్యేక పూజలు నిర్వహించిన పర్యవేక్షక కమిటీ

-స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపనచిన అధికారులు


**పూరీ,**

పూరీ జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్‌ను అధికారులు గురువారం మరోసారి తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్నభాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని

-మిగతా 2 లో

# కుక్కల దాడి ఘటనపై హైకోర్టు ఆగ్రహం

- చిన్నారులపై దాడులను నియంత్రించాలని ఆదేశం
- షెల్టర్ హోమ్‌లకు తరలించే ఆలోచన చేయాలని సూచన
- చిన్న పిల్లలను రక్షించే మార్గాలు అన్వేషించాలని ఆదేశం



**తరంగాలు -హైదరాబాద్,**

చిన్నారులపై వీధి కుక్కల దాడిపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోర్టు ఆదేశించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ పరిధిలో 3లక్షల 80 వేల వీధికుక్కలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని తెలిపింది.

-మిగతా 2 లో

## రైతుబంధు నిధుల దారి మళ్లింపు

### 7వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కెటిఆర్



**తరంగాలు హైదరాబాద్,**

రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే

-మిగతా 2 లో

## రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

### సి.ఎస్ శాంతి కుమారి టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**తరంగాలు -హైదరాబాద్,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద రావడం వల్ల గేట్లు ఎత్తడంతో దిగువ భాగంలోని గ్రామాల రైతులు వరద నీటిలో చిక్కుకున్న సంఘటనకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్.పి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సహాయ



-మిగతా 2 లో

# దేశ చరిత్ర లోనే అపూర్వ ఘట్టం

(మొదటి తరువాయి)

అన్నారు. జడ్పీటీసీ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పని చేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపురాని రోజని ముఖ్యమంత్రి భావోద్వేగానికి గురయ్యారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా రైతు వేదికల వద్దనున్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ 2002, మే 6వ తేదీన వరంగల్లో రాహుల్ గాంధీ రైతు డ్లికరేషన్ ప్రకటించారని, నాడే రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 2023, సెప్టెంబరు 17వ తేదీన కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేతల హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణమాఫీతో మరోసారి నిరూపణ అయిందని ముఖ్యమంత్రి అన్నారు. అరవై సంవత్సరాల ప్రజల ఆకాంక్షను గుర్తించి 2004లో కరీంనగర్ సభలో సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటుకు హామీ ఇచ్చారని, ఎక్కువ ఎంపీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని తెలిసినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మాట తప్పని,మడమ తిప్పని నాయకురాలిగా,తెలంగాణ ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టు కునేలా సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతుల అనుమతితో తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామని అన్నారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే



కృతజ్ఞత సభ పెడతామని, ఆ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, అయిదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒకే సారి రుణమాఫీ చేయకపోవడం తో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చలేదని విమర్శించారు. తాము ఒకేదఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లను విడుదల చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండో విడతగా 0 నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా 0 నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు నెల పూర్తికాక ముందే రూ.31 వేల కోట్లను రైతు రుణ ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణ స్వీకారంచేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు 9న మరో పండుగ ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబరు 9వ తేదీనేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023, డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహను కొందరు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రేషన్ కార్డు అనేది కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమేనన్నారు. రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని, రుణమాఫీకి పాస్ బుక్‌నే కొలబద్ద అని ముఖ్యమంత్రి తెలిపారు. భూమి ఉండి, ఆ భూమికి పాసు బుక్ ఉండి, పాసు బుక్‌పై రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ విషయంలో కొందరు దొంగలు చేసే దొంగ మాటలను నమ్మొద్దని, దీనిపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులు, రైతు వేదికల్లోని రైతులను కోరారు. రుణమాఫీకి సంబంధించి విద్యలేని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ సమస్యలు పరిష్కరించి రుణమాఫీ చేయాలని తాము బ్యాంకు అధికారులను కోరామని, అందుకు వారు అంగీకరించారని, అలా అంగీకరించినందుకు బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా మంచి రైతు అని, ఆయన స్వయంగా వ్యవసాయం చేస్తారని, ఏ సమయం వచ్చినా, సందర్భం వచ్చినా రైతు సమస్యలపైనే మాట్లాడుతుంటారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసి రైతు సమస్యలను తెలుసుకున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

# కుక్కల దాడి ఘటనపై హైకోర్టు ఆగ్రహం

(మొదటి తరువాయి)

రహదారులపై వ్యర్థాల వల్లే కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని కోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి కోర్టు వాయిదా వేసింది. కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో సంవత్సరం న్నర బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా... వీధి కుక్కల దాడి ఘటనలను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ తెలిపారు. కుక్కల దాడి ఘటనలు నివారించేందుకు స్టేట్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం వెల్లడించారు. హైదరాబాదులో ఆరు కేంద్రాల వద్ద కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తున్నామని హైకోర్టుకు ప్రభుత్వం తెలియ జేసింది. ఒక్కో కేంద్రం వద్ద సుమారు రోజుకు 200 కుక్కలకు స్టెరిలైజేషన్ ఉంటుందన్నారు. అయితే స్టెరిలైజేషన్ ద్వారా దాడి ఘటనలను ఎలా ఆపుతారని హైకోర్టు మరో ప్రశ్న వేసింది. షెల్టర్ హోమ్స్‌కు తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. నాగపూర్‌లో దాదాపు 90 వేల కుక్కలను షెల్టర్ హోమ్‌లో పెట్టినట్టు హైకోర్టుకు అనిమల్ వెల్ఫేర్ తరపున న్యాయవాది చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలతో అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భేటీ అయ్యి పరిష్కారం చూపాలని ధర్మాసనం తెలిపింది. అలాగే తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు కుక్కల దాడిలో బాలుడి మృతిపై సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కలు దాడులు చేస్తే తక్షణం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యా రోగ్య శాఖను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# రుణమాఫీ నిధులను ఇతర అప్పులకు వాడొద్దు

(మొదటి తరువాయి)

కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 11 లక్షలకు పైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం అన్నారు. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చేముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా నేను రైతు రుణమాఫీ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లాం. ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నాం అని అన్నారు. రూ.31వేల కోట్ల నిధులను 40లక్షల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర. కార్పొరేట్ బ్యాంకింగ్‌లోనూ ఇంతలా ఒకేసారి జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం. రైతుల తరహాలోనే బ్యాంకర్లు కూడా పండుగ చేసుకోవాలి.

# రైతుబంధు నిధుల దారి మళ్లింపు

(మొదటి తరువాయి)



కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# డిఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

(మొదటి తరువాయి)

అడ్వకేట్ రవిచందర్ వాదించారు. నోటిఫికేషన్‌కు.. పరీక్షకు మధ్య 4 నెలల సమయం మాత్రమే ఇచ్చారన్నారు. ఈ నాలుగు నెలల వ్యవధిలో పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు అనేక ఆందోళనలు చేశారని రవిచందర్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షను కూడా ఇదే రీతిలో నిర్వహించి అభ్యర్థులను గందరగోళానికి గురి చేశారన్నారు. నిరుద్యోగులు ఈ నాలుగు నెలల వ్యవధిలో అనేక పరీక్షలు రాశారన్నారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. జూన్ 3న టెట్ పరీక్షలు నిర్వహించారన్నారు. ప్రభుత్వం తరపున అడిషనల్ అడ్వకేర్ జనరల్ రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. పదిమంది కోసం 2.45 లక్షల మంది నిరుద్యోగులను బలి చేయలేమని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు డీఎస్సీకి దాదాపు నాలుగు నెలల సమయం ఉందన్నారు. పరీక్షల కోసం లక్షల మంది నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యారన్నారు. పిటిషన్ వేసిన పదిమంది డిఎస్సీ ఎగ్జామ్కు అప్లై చేశారా? అనిహై కోర్ట్ ప్రశ్నించింది. గ్రూప్ 1 తో పాటు డిఏవో పాటు డీఎస్సీ కి అప్లై చేశారని పిటిషనర్ల తరుపు న్యాయవాది వెల్లడించారు. డీఎస్సీ హాల్ టికెట్లు సబ్మిట్ చేయకపోవడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పదిమంది పిటిషన్ వేసి ఒకరు కూడా డీఎస్సీ హాల్ టికెట్ ను ఎందుకు సబ్‌మిట్ చేయలేదని ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 28కి హైకోర్టు వాయిదా వేసింది. అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఆగస్ట్ 5కి ముగియనున్నాయి.

# కవితకు ఎయిమ్స్‌లో పరీక్షలకు కోర్టు ఆదేశం

(మొదటి తరువాయి)

తెలిసిందే. జ్వరంతో బాధపడుతున్న ఆమెను మంగళవారం ఢిల్లీలోని దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించి సుమారు రెండు గంటలపాటు చికిత్స చేయగా కుదుటపడ్డారు. ఆస్పత్రి నుంచి మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. కాగా.. కవితకు వైద్య పరీక్షల కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా..న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎయిమ్స్ ఆస్పత్రిలో కవితకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులకు.. కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వైద్య పరీక్షలు అనంతరం నివేదికను కోర్టుకు అందించాలని కోర్టు సూచించింది. కాగా.. కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియగా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ క్రమంలో తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను, పరీక్ష ఫలితాల్లో వ్యత్యాసాలను మొత్తం పూసగుచ్చినట్లుగా న్యాయమూర్తి దృష్టికి కవిత తీసుకొచ్చారు. అస్వస్థత కారణంగా ఇటీవలే దీన్ దయాళ్ ఆసుపత్రిలో కవితకు పరీక్షలు నిర్వహించి నట్లుగా కోర్టుకు సీబీఐ, ఈడీ తరఫున లాయర్లు వివరించారు. గురువారం విచారణ సందర్భంగా ప్రైవేట్ ఆస్పత్రిలో చెకప్ కోసం కవిత తరపున న్యాయవాదులు దరఖాస్తు చేసుకున్నారు.

# తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

(మొదటి తరువాయి)

తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి...ఈ పక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుంటారు. కొన్నిసార్లు నాట్యమండపం దగ్గరే భక్తులను ఆపేస్తారు. మరికొన్నిసార్లు జగన్మోహనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుంటాయి. మొదటి చాంబర్లో...రెగ్యులర్‌గా స్వామివారికి వినియోగించే నగలుంటాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామివారికి అలకరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో.. తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసులో ఉంటుంది..ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి.. 1978లో ఆఖరిసారిగా తెరిచి లెక్కించారు.. 70 రోజుల పాటూ లెక్కించి ఆ జాబితాను సిద్ధం చేశారు. అప్పటి నుంచి మూడేళ్లకోసారి తెరవాలని అనుకున్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ 46 సంవత్సరాల తర్వాత తెరిచారు.

# రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

(మొదటి తరువాయి)

పునరావాస చర్యలను సమీక్షించారు. డీజిపి జితేందర్, విపత్తుల నిర్వహణ శాఖ డీజీ , నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ లు కూడా పాల్గొన్న ఈ టెలీకాన్ఫరెన్స్ లో సి.ఎస్ మాట్లాడుతూ, ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రాణనష్టం కలగవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పెద్ద వాగు కు చెందిన మూడు గేట్లు ఎత్తడంతో సమీపంలోని నాలుగు గ్రామాలలోకి వరద నీరు ఒక్క సారిగా చేరడంతో వ్యవసాయ భూముల్లో నీటిలో చిక్కుకున్న 28 మందిని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ బృందాలు వెంటనే రంగంలోకి దిగి రెండు హెలికాప్టర్ల సహాయంతో రక్షించి సురక్షింత ప్రాంతాలకు తరలిచామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మరో 20 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే పక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర రెస్క్యూ బృందాలు సహాయ పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. గుమ్మడివెల్లి, కోయగూడెం, కొత్తూరు, గాజులపల్లి గ్రామాల ప్రజలను పునరావాస శిబిరాల్లోకి తరలించే పక్రియ కొనసాగుతుందని కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు అత్యంత ప్రధానమని, సహాయ పునరావాస కార్యక్రమాలకు సంబంధించి హైదరాబాద్ నుండి ఏవిధమైన సహాయ సహకారాలు కావాలన్న అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సి.ఎస్ స్పష్టం చేశారు.

# ప్రజాపాలనలో రైతన్నకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం








### -ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో రైతులతో రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో రైతులతో కలసి సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.తుర్కపల్లి చౌరస్తా నుండి రైతు వేదిక వరకు 5వేల మందితో ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆలేరు నియోజకవర్గం రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తున్నదని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్టంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బిఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిన గత పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీపై అవాక్కులు చెవాకులు పేల్చడం,అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో తమ ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. తెలుపు రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని టీఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకానికి ఇప్పటివరకు రూ.635 కోట్ల 52 లక్షలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందన్నారు.రాజీవ్ ఆగ్యశ్రీ పథకం వల్ల ఏడు నెలల కాలంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి రూ.280 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలో నిర్వహించుకున్నామని వెల్లడించారు. ప్రతి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు, ఎడ్ల బండ్లతో, ట్రాక్టర్లతో ర్యాలీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు రుణమాఫీ చేస్తునందుకు హర్షం వ్యక్తం చేసిన సోషల్ మీడియా కన్వీనర్ సతీష్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలంఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అన్నదాతలకు ఇచ్చిన ఏక కాలంలో 2లక్షల పంట రుణమాఫీని అమలు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల గొంతుక అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మరియు క్యాబినెట్ మంత్రులకు శాసనసభ్యులకు పల్లెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి రైతుల రాజ్యం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేస్తున్నం అని అన్నారు.

## జంగంపల్లిలో మటూరి బాలయ్య తల్లిదండ్రులు ప్రథమ వర్ధంతి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జంగంపల్లి గ్రామంలో గురువారం రోజు బిఆర్ఎస్ నాయకులు మటూరి బాలయ్య తల్లిదండ్రులు స్వర్గీయ మటూరి లక్ష్మమ్మ-శంకరయ్య గౌడ్ల ప్రథమ వర్ధంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని నివాళి అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మరియు మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , బొమ్మలరామారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి , శ్రీకాంత్ గౌడ్, స్వామి మరియు గ్రామశాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం పనులను పరిశీలించిన ఎంపీడీఓ





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు వనమహోత్సవం కార్యక్రమానికి సరైన స్థలం ఎంపిక చేశారు. అనంతరం కమ్యూనిటీ ప్లాంటేషన్ లో మొక్కలు నాటటానికి రెండు పడగ గదుల ఇండ్ల వద్ద నాటటానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ,ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు జమాండ్ల యాదిరెడ్డి, దంతూరీ శ్రీశైలం గౌడ్, పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది సుదర్శన్,కిష్టయ్య, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

### -ఎమ్మెల్యే కు ఆశాల వినతి

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డా. మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ సమ్మె కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, ఆశలకు నష్టం కల్గించే పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ వ్యాక్సినేషన్ లో పని తక్కువ పారితోషకం ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు ఆశా వర్కర్లు చనిపోతే



మట్టి ఖర్చులు కింద 50 వేలు ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన ఆశాలకు పదోన్నతి కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ఆరు నెలల మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు బైరం దయానంద్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, మండల, దామరచర్ల మండలం నాయకురాలు రమణకుమారి, పద్మ, గౌసియా, శారద, వేములపల్లి ఆశలు విగ్నేశ్వరి, బంగారుగడ్డ వసంత, జయమ్మ, నాగలక్ష్మి, నిర్మల, ప్రకాష్ నగర్ ఆశాలు జ్యోతి, మంగతాయి, అడవిదేలపల్లి జానకమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

# ముదిరాజులకు ప్రభుత్వం అభయ హస్తంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### -తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందచేసిన ముదిరాజ్ కుల నాయకులు


**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నాగారపు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభయా హస్తంలో ఇచ్చిన హామీల మేరకు



ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి తక్షణమే చేర్చాలని ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కు 1000 కోట్లు నిధులు విడుదల కేటాయించాలని అన్నారు. 50 సంవత్సరాల వయసు నిండిన ముదిరాజ్ మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం అందించాలని ముదిరాజుల కోసం 10 కోట్ల నిధులు ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100% మత్స్యకారులకు మాత్రమే చేరే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజ్ కులస్తుల ప్రాధాన్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని శాసనమండలిలో మూడు స్థానాలు రాజ్యసభలో ఒక స్థానం కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మండల కమిటీ మండల అధ్యక్షుడు నాగారపు రమేష్, మండల యూత్ అధ్యక్షులు యాట రాజు, ఉపాధ్యక్షులు గడుగు నర్సింహ్మ,కమిటీ సభ్యులు లక్ష్మయ్య, అంజయ్య, మల్లయ్య సత్తయ్య శీను మధు సందీప్ , పాల్గొన్నారు.

## ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో పనిచేస్తున్న వారికి దుస్తులు పంపిణీ

### -రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పని చేస్తున్న పని వారికి దుస్తులు పంపిణీ చేశారు.ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పని చేస్తున్న వారు రాయల ని ఆప్యాయంగా పలుకరించే వారు.చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత నాగేశ్వరరావు వారికి దుస్తులు అందించడం తో వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్,మైనారిటీ సెల్ అధ్యక్షులు హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అల్పాహారం పంపిణీ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
జనయేత్రీ ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు గాదె నరసింహ జన్మదినం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు నల్లగొండ జిల్లా జనయే త్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు గాదె నరసింహ మాట్లాడుతూ నిరుపేదల కడుపులు నింపడానికే డాక్టర్ మునీర్ ఫౌండేషన్ స్థాపించాడని తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక మందికి ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేసి ఆదుకున్నారని అన్నారు. ఫౌండేషన్ ద్వారా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజాల కృష్ణ,కోట సైదులు, మాజీ కౌన్సిలర్, సిపిఐఎం పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు పిచ్చమ్మ, ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ, ఉదయ్ కిరణ్, దేవయ్య, యాదగిరి, సతీష్, క్రాంతి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

# గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించాలి

**-విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలుబాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి**

**-బోనకల్లు పోలీస్ స్టేషన్ అకస్మీకంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
మాధకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. గురువారం బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరును పరిశీలించారు సెక్టార్ పోలీస్ అధికారులతో మాట్లాడారు. నేరప్రవర్తన కలిగిన హిస్టరీ షీట్, రౌడీ షీట్లను తనిఖీ చేశారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాదితఫిర్యాదుదారులతో మాట్లాడారు.వారి సమస్యలను నేరుగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఎస్సైను ఆదేశించారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచాలన్నారు.

# దిశా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శించిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

**-రామచంద్రనాయక్ను సన్మానించిన దిశ హాస్పిటల్ బృందం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పూనుకోల్లు నీరజా చేతుల మీదుగా ప్రారంభించబడ్డ దిశా మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ కు పర్యటనలో భాగంగా డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ ను డాక్టర్ క్రాంతి రణదేవ్ మేనేజర్ మేకల సుగుణ రావు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించి వారి మనలను పొందాలని సూచించారు . అలాగే హాస్పిటల్ యొక్క స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ , సిపిఎం జిల్లా కార్య దర్శి నున్న నాగేశ్వర రావు , బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు ,



డాక్టర్ కాకి భాస్కర్ , ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు , జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , ప్రయివేట్ వైద్యుల సంఘం అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు , మాజీ డీసీసీబీ ఛైర్మెన్ కూరాకుల నాగభూషణం , కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి చంద్రం , జ్యోతి రెడ్డి , కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ , డాక్టర్ హరినాధ బాబు , డాక్టర్ కోటేశ్వరరావు , నగర ప్రముఖ వైద్యులు శివరామ కృష్ణ లు నూతన దిశా హాస్పిటల్ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలం రవీందర్ రెడ్డి , డోర్నకల్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనువాసు , బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ , జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , గోవింద వెంకన్న ,రవి,రమేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన తాండ్ర అమరావతి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల తాజా మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి ఇటీవల గుండెపోటుతో మరణించిన సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మరియు మాజీ జడ్పీటీసీ మందడి రామక్రిష్ణ రెడ్డి.

## రైతు నేస్తం రైతు రుణ మాఫీ 2024 నిధుల విడుదల

**-సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు రుణ మాఫీ 2024 నిధుల విడుదల సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు అన్నదాతలు. అనంతరం రైతు వేదిక ముందు సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన రైతులు.

## అమ్మ మాట అంగన్ వాడీ బాట



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం పల్లేర్ల గ్రామంలో అంగన్ వాడీ సెంటర్లలో అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులుతో కలిసి ర్యాలీ నిర్వహించిన అనంతరం సిడిపివో జ్యోష్ణ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నిండిన పిల్లలని అంగన్ వాడీ సెంటర్లలో చేర్పించాలని గ్రామ ప్రజలకు తెలిపారు. అంగన్ వాడీ సెంటర్లలో నర్సరీ తరగతులను నిర్వహించడం జరుగుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రైవేటు పాఠశాలలకు కాకుండా అంగన్ వాడీ సెంటర్లకు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జ్యోతి అంగన్ వాడీ సెంటర్ల టీచర్లు మాధవి,అండాలు ఆయాలు, ఆశ వర్కర్లు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## మండల రైతు సోదరులందరికీ ఆహ్వానం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా :**
రైతు రుణమాఫీ పథకం క్రింద బుధవారం సుమారు 7000 కోట్లు రూపాయలను అన్నాధాతలకు వివిధ బ్యాంకు ఖాతాలో జమ చేసే కార్యక్రమం18 గురువారం రైతు వేదిక వైరా మండలం ఖానాపురం గ్రామంలో సాయంత్రం 04:00 గంటలకు జరుగుతుంది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గా ప్రసాద్, ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కావున వైరా మండలంలోని రైతు సోదరులందరికీ తెలియజేయునది మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీలో భాగంగా ముందుగా రైతు సోదరులకు ఈరోజున ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా ఖానాపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక లో రైతుల అందరితో కలిసి ర్యాలీ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావునా వైరా మండలంలోని రైతుసోదరులు, రైతు సోదరి మణులు, మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు, మండలం లోని అన్ని పార్టీల నాయకులు ,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దలు,మహిళలు అందరూ ఈ కార్యక్రమంలో సకాలంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం.ప్రింటింగ్& ఎలక్ట్రానిక్ పాత్రికేయులు మీడియా ప్రతినిధుల వారికి, పేరుపేరునా ఆహ్వానం పలుకుతూనాంమని వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీను వెంకన్న నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రైతు రుణమాఫీ కృతజ్ఞత ర్యాలీ వాయిదా

**-మరల డేటు నిర్ణయించబడుతుంది**

**-సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం సత్తుపల్లి :**
రైతు సోదరులకు ముఖ్య సమాచారం ఇస్తున్నాం.తీవ్ర వర్షా ప్రభావం వలన బుధవారం సాయంత్రం 04:00 గంటలకు సత్తుపల్లి పట్టణం నుండి జరగవలిసిన రైతు రుణమాఫీ కృతజ్ఞత ర్యాలీ వాయిదా వెయ్యటం జరిగిందనీ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి తెలియజేశారు. తిరిగి మరల ర్యాలీ తేదీ, సమయం తెలుపబడుతుంది.కావునా రైతు సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరు మీ మండలం లో రైతు వేదిక సభ వద్ద కు తారీకు తెలిపిన రోజున సాయంత్రం 4:00 గంటలకు చేరుకొని రైతు రుణమాఫీ పండుగ సంబరాలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమంలో పాల్గొనగలరు.మండలాల వారీగా వివరాలు 1)సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామ రైతు వేదిక లో2)పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామ రైతు వేదిక లో3)కల్లూరు మండలం కోర్లగూడెం గ్రామ రైతు వేదిక లో 4)తల్లాడ మండలం తల్లాడ గ్రామ రైతు వేదిక లో 5)వేంసూరు మండలం వేంసూరు గ్రామ రైతు వేదిక లో పాల్గొని విజయవంతం చెయ్యగలరనీ సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-టీజేయు మండల అధ్యక్షులు సూరారపు నరేష్**

తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కోసం 'తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో డాక్టర్ సుమంత్ కంటి హాస్పిటల్ సహకారంతో ఈ నెల 21న ఆదివారం రోజున నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా



మండల అధ్యక్షులు సూరారపు నరేష్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఏదైనా కంటి సమస్యలు ఉన్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నిర్వహించిన అనంతరం డాక్టర్ సూచన మేరకు కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడునని,సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 గంటల వరకు, విజయ్ భార్గవ్ హాస్పటల్ పక్కన, మీనా నగర్, భువనగిరిలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు .ఈ కార్యక్రమంలో టీజేయు మండల ప్రధాన కార్యదర్శి సూదగాని హరికృష్ణ గౌడ్, మండల ఉపాధ్యక్షులు చిలుకూరి మోహన్, పోన్నగాని యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం









**-రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**
**-సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా జరిగిన రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు**

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు
రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ వర్ధన్నపేట రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన 8 నెలల లోపు 2 లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రెండవ విడతలో లక్షన్నర వరకు, మూడవ విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ పథకం వర్తింపజేస్తామని, రేషన్ కార్డు రుణమాఫీ పథకానికి ప్రామాణికం కాదని, 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ ను అసలు వడ్డీ కలిపి ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేస్తామని సీఎం పేర్కొన్నారు.అనంతరం రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రైతు వేదికలో రైతులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలోని 13 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, మండలాల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయల్,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నల్లగొండ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయములో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ , నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు లినల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి,చిరుమర్తి లింగయ్య, నోముల భగత్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమములో బండా నరేందర్ రెడ్డి, రేగట్టె మల్లిఖార్జున రెడ్డి, మందడి సైది రెడ్డి,భోనగిరి దేవేందర్ మరియు నల్లగొండ జిల్లా బి.ఆర్.ఎస్ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు తదితరులు ఉన్నారు.

### జూలై 20 న ఇందిరా పార్క్ దగ్గర జరిగే

# నిరుద్యోగ మహ దర్నని విజయవంతం చేయండి

**-దిండు భాస్కర్**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోనీ బీజేవైఎం కార్యలయంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మందడి రంజిత్ రెడ్డి ఆద్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఆతిదులుగా బీజేవైయం జిల్లా ప్రధానకార్యదర్శి దిండు భాస్కర్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జూలై 20 న ఇందిరాపార్క్ దగ్గర జరిగే నిరుద్యోగ మహాధర్నాలో పాల్గోన వలసిందిగా బీజేవైయం నాయకులు, నిరుద్యోగులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి అని వారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రేగురి అమరేందర్,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దంతూరి అరుణ్,మండల ప్రధానకార్యదర్శి అమనగంటి శివ,బుంగమట్ల పెద్ద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే రోడ్డును సి సి రోడ్డుగా నిర్మించాలి

**-సిపిఎం డిమాండ్**





తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
వలిగొండ చెరువు కట్ట నుండి రైల్వే స్టేషన్ కు వెళ్ళు రోడ్డు కు సిసి రోడ్డు మంజూరు చేసి వెంటనే నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.గురువారం సిపిఎం పోరుబాటలో భాగంగా వలిగొండ చెరువు కట్ట నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే గుంతల మయమైన మట్టి రోడ్డును సిపిఎం బృందంపరిశీలించారు.ఈ సందర్భంగా సిర్పంగి స్వామి కూర శ్రీనివాస్ లు మాట్లాడుతూ నిత్యం వందలాది మంది వలిగొండ పట్టణానికి చెందిన రైతులు తమ పంట పోలాలకు వెళ్లడానికి,లింగరాజు పల్లి గ్రామానికి చెందిన ప్రయాణికులు ప్రయాణం చేయడానికి ధాన్యం మార్కెట్లోకి తీసుకురావడానికి అనువుగా ఉన్న ఈమట్టి రోడ్డు పూర్తిగా గుంతల మయమై రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం స్థానిక భువనగిరి ఎమ్మెల్యే వెంటనే స్పందించి సీసీ రోడ్డును మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని కోరారు అదేవిధంగా వలిగొండ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసునరసింహ,నాయకులు కొండూరుసత్తయ్య,ఎండి షహీద్,రైతులు మైసోళ్లకిష్టయ్య,రవి,నరేందర్ లు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం





**-రుణ మాఫీ పొందుతున్న రైతన్నలకు అభినందనలు**
**-రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు**
**-రైతు రుణమాఫీ సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కేఆర్ నాగరాజు**

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు
హనుమకొండ సుబేదారి వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ రెండు లక్షల రుణమాఫీలో భాగంగా నేడు లక్షలోపు ఉన్న రైతులకు అకౌంట్లోకి రుణమాఫీ డబ్బులు వేస్తున్న శుభ సందర్భంగా సీఎం చిత్రపటానికి వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రైతులు, నాయకులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాలాభిషేకం చేశారు.అనంతరం ఎమ్మెల్యే పత్రికా సమావేశంలో తో మాట్లాడుతూజాతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరంగల్ లో ఏర్పాటు చేసిన రైతు డిక్లరేషన్ లో భాగంగా ప్రజలు ఆశీర్వదించి అధికారంలోకి వస్తే రెండు లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగింది. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు వరంగల్ లో రాహుల్ గాంధీ చేసిన ప్రకటన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల పంట రుణాల మాఫీ చేస్తామన్న హామీ మేరకు. 18 జులై 2024న మొదటి విడతగా లక్షరూపాయల పంట రుణాలు తీసుకున్న రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయబోతున్నారు.దేశంలో ఏ ప్రభుత్వం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నది. రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకు రావాలనే సంకల్పంతో, తెలంగాణ రాష్ట్రం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి రుణమాఫీకి పూనుకుంది.ఇది ఒక సాహసోపేతమైన నిర్ణయం.సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. అదేవిధంగా రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం 2లక్షల రుణమాఫీకి ముందుకు వచ్చింది. మొదటి విడతగా రుణమాఫీ చెందుతున్న రైతులందరికీ అభినందనలు తెలియచేస్తున్నానము. అలాగే నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తుంది ప్రతిపక్షాలు చేసే అసత్యాలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్ లో ఉద్యోగాలు సాధించుకోవాలని మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది.ఈ పాలాభిషే కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు రైతు సంఘం నాయకులు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాకు సంబంధించిన వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నర్సంపేట అసంబ్లీ సెగ్మెంట్ల ఈవిఎం స్ట్రాంగ్ రూములను, డిస్టిక్ వేర్ హౌజ్ ను, గోదాం నెంబర్ 11 లోని రిపేర్లు అండ్ ట్రైనింగ్ ఈవీఎంల స్ట్రాంగ్ రూములను గురువారం జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద లాగ్ బుక్, సిసి కెమెరా పర్యవేక్షణ, వాచ్ రూమ్ లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ పిటిషన్ పీరియడ్ పూర్తయ్యే వరకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కాల వ్యవధి పూర్తయిన తదుపరి జిల్లాలోని వర్ధన్నపేట వరంగల్, తూర్పు, నర్సంపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేర్ హౌస్ కు తరలించి భద్రతతో ఉంచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీ ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే కుంభం






తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

రైతు రుణమాఫీ తొలి విడతగా లక్ష మేర రుణాలున్న రైతుల రుణమాఫీ జరుగుతున్న సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేసి రైతులతో సంబరాలలో పాల్గోన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అనంతరం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి ఎడ్ల బండిపై ర్యాలీగా బయలుదేరి రైతు వేదికలో వీడియో కాన్వరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రుణ మాఫీ ప్రారంబోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య మాజీ సర్పంచ్ బోళ్ల లలితాశ్రీనివాస్ తుమ్మల యుగంధర్ రెడ్డి మాజీ ఎంపిటిసి లు కుందారపు యశోద కొమురయ్య పల్లెర్ల భాగ్యమ్మ రాజు వంగాల అశోక్ బత్తిని లింగయ్య బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న కొండూరు సాయి గరిషేరవి పాలకూర వెంకటేశం గంగాపురం దైవదినం దండ మల్లికార్జున్ ధనంజయతిరుపతయ్య బొడిగే నరసింహ బత్తిని పాండు బత్తిని సైదులు బత్తిని నగేష్ కృషి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు,రైతులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

**-వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /

రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజక వర్గం సుదిమళ్ళ గ్రామం లో ఏర్పాటు చేసిన రైతు వేదిక నుండి స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి





**-వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతొ కలసి దివ్యాంగులకు ల్యాబ్ ట్యాబ్ లు, బ్యాటరీ ట్రై సైకిళ్లు,పంపిణీ**





వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు.వరంగల్ ఏనుమముల మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ, అలిమ్కో సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏ డి ఐ పి పథకం కింద గురువారం వరంగల్ జిల్లాలోని వరంగల్, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన102 మంది దివ్యంగులకు 42 లక్షల విలువైన 102 బ్యాటరీ ట్రై సైకిళ్లు, 2 లక్షల 70 వేల విలువైన 6 లాప్టాప్, ఐఐఐటిలో సిటు సాధించిన దివ్యంగురాలికి ఫుల్లీ ఆటోమేటెడ్ త్రిచక్ర వాహనాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలసి వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు దివ్యంగులకు అందజేశారు.ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఎక్కడ కూడా దివ్యాంగులనే భావన ఉండవద్దన్నారు. ఎవరు కూడా వీరిపై చిన్న చూపు చూడవద్దని, సమాజంలో అందరితో పాటు వీరి అభివృద్ధిని కాంక్షించాలని.. ఆ దిశగా వీరి గౌరవాన్ని పెంచేలా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదన్నారు. కొంతమంది పుట్టుకతో, జన్యు లోపం వల్ల దివ్యాంగులు అవుతారని, దీనిని చాలెంజ్ తీసుకొని దివ్యాంగులు ప్రతి రంగంలో రాణించాలని కోరుతూ, దివ్యాంగురాలు రాపర్తి సుప్రీత త్రిబుల్ ఐటీ సీటు సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద మాట్లాడుతూ ప్రతిభకు వైకల్యం అడ్డురాదని అన్నారు. దివ్యాంగులు వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని, పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద రావు,ఎమ్మార్వో ఇక్బాల్, ఏనుమాముల మార్కెట్ యార్డ్ సెక్రెటరీ , ఆలింకో పిఓ రవిశంకర్, సిడిపి ఓ లు విశ్వజ, డెబోరా తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





హనుమకొండ జిల్లా ప్రతినిధి తరంగాలు

లింగాల ఘనపూర్ మండలం, నెల్లుట్ల గ్రామం కెబీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లింగాల ఘనపూర్ మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు 47లక్షల 5వేల 452 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 20 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 4లక్షల 58 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎంపీ డా.కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.అనంతరం రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





**-పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ**

రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేసారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీ పై అవాక్కులు చెవాకులు పేల్చడం, అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. 7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజుఅని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి గారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమాన్ని ఆపకుండాఅన్ని కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని లక్ష రూపాయలలోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ సాయంత్రం 4గంటల లోపు నిధులు సమకూర్చబోతున్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచి పనిని ప్రజల్లోకి తీసుకువెళ్లి రైతులకు వివరించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఆగస్టు నెలచివరి లోగా రెండు లక్షల రుణమాఫీ చేయబోతున్నారనిఈసందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్షల మంది రైతులకు రుణమాఫీతో ఆర్థిక సహాయం అందించబోతుందని అన్నారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ప్రకటించి,చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు.లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతి గ్రామానికి ప్రతి ఎకరానికి ఏడాదిలోపు గోదావరి జలాలను అందించే బాధ్యత నాదన్నారు. లింగాల ఘనపూర్ అభివృద్ధికి కృషి చేస్తానని, మీ అందరి మధ్య ఉండి మీ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర , మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు






**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**-రైతులకు ఇబ్బంది లేకుండా,జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు**

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ,సహకార,సంబంధిత అధికారులు, బ్యాంకర్స్,లతో రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలు గురించి సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 26 వేల 396, మంది రైతులకు రూ. 134 కోట్ల 20 లక్షలు మొదటి విడతగా రైతుల రుణ ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు, తేదీ . 12 డిసెంబర్, 2018, లేదా ఆ తరువాత మంజూ‌యిన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09-డిసెంబర్, 2023, తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని, మొదటి విడత 1, లక్ష వరకు, రెండవ విడతలో 1 లక్ష 50 వేల వరకు, మూడవ విడతలో 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు, ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసిల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు,జిల్లాలోని బ్యాంకులు, సహకార శాఖ బ్యాంకులు, సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని, ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు,ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేక హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3434 , మొబైల్ నంబర్ 9154252936 ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఈ నెంబర్లో సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాళ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ హెచ్ రాజు ,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ బ్యాంక్ మేనేజర్ సత్యం, వరంగల్ కోపరేటివ్ బ్యాంక్ సీఈవో వజీర్ సుల్తాన్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సంజీవ రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ మాధవి,జిల్లా నోడల్ అధికారులు,బ్యాంకర్లు పాల్గొన్నారు.

# వీరభద్రంను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**-బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, మేకల మల్లిబాబు యాదవ్.**






తరంగాలు /ఖమ్మం ప్రతినిధి

గురువారం కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా పుచ్చకాయల వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కమతం రామకృష్ణ లు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పూల బొకేను అందించి సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, సొసైటీ డైరెక్టర్లు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కమతం రామకృష్ణ, నల్లమోతు రవికుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# అశ్వరావుపేట పెద్దవాగు ఉద్రిక్తత

**-ఘటనను నిరంతరం పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి**
**-ఎవరికి ప్రాణనష్టం జరగొద్దు**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పెద్దవాగు వరద ఉద్రిక్తత నెలకొనడంతో 30 మంది కూలీలు వాగులో చిక్కుకున్నారు.ఘటన పట్ల స్పందించిన రెవెన్యూ, నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు.పెద్దవాగు సంఘటన తన దృష్టికి వచ్చిన వెంటనే ఆ ప్రాంతం ఆంధ్రప్రదేశ్ కు దగ్గరలో ఉండడంతో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తో మంత్రి స్వయంగా మాట్లాడారు.మంత్రి విజ్ఞప్తి మేరకు, ఆ వాగులో చిక్కుకున్న 30 మంది కూలీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు హెలికాప్టర్లను ఏర్పాటు చేసి వారిని రక్షించింది.సహాయక చర్యలలో పాల్గొని ప్రజల ప్రాణాలను కాపాడినందుకు గాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మంత్రిగారు కృతజ్ఞతలు తెలిపారు.మిగిలిన మరో అయిదుగురిని బయటికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీస్కోవాలని కూడా అధికారులకు సూచించారు.పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికారులు సమన్వయంతో పని చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ను ఆదేశించారు.ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మొత్తం పరిస్థితిని మంత్రిగారు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.

# ఖమ్మం అసెంబ్లీ యువజన కాంగ్రెస్ పార్టీ యన్ ఎస్ యూ ఐ ఎన్నికల బరిలో పేరం యశ్వంత్'



తరంగాలు/ఖమ్మం/

కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్యుఐ కాంగ్రెస్ లీడర్ గా అసెంబ్లీ టౌన్ అధ్యక్షుడిగా విద్యార్థి సంఘం తో మమేకమై అనేక సమస్యల పట్ల ఖమ్మం టౌన్ లో నిరంతరం ఎన్ఎస్యుఐ ని బలోపేతం చేస్తూ పార్టీకి అండగా ఉంటూ నిరంతరం కాంగ్రెస్ పార్టీతో ప్రయాణిస్తున్న పేరం యశ్వంత్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బరిలో నిలబడాలని జిల్లా నాయకులు మరియు పెద్దల ఆశీర్వాదం కూడా తనకు ఉన్నట్లు వారు తెలిపారు.

# ప్రజాపాలనలో రైతుల కళ్ళల్లో ఆనందం





**-అంబరాన్నంటిన రైతు రుణమాఫీ సంబరాలు**
**-పాలకుర్తి నియోజకవర్గంలో 14,644 మంది రైతులకు 80 కోట్ల 65లక్షల68వేల 872 రూపాయల రుణమాఫీ**
**-మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉండాలి**
**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

తరంగాలు/తొర్రూరు:

తొర్రురు మండలం మటెడు గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీజే సప్పులతో, బాణసంచాలతో, ఎడ్ల బండ్ల ర్యాలీతో, రైతుల ఆనందకేరింతలతో, మటెడు గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం, లక్షల మంది రైతుల కండ్లల్లో ఆనందం చూస్తున్నాం, పేదల ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన మాట నిలుబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం, మన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ప్రతిపక్ష పార్టీలు సైతం హర్షిస్తున్న రోజు, మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉండాలని హితువు పలికారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం దేశంలో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు, రైతులకు ప్రభుత్వం పై నమ్మకం కలిగే విదంగా వ్యవహరిస్తున్నాం అని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని తెలిపారు.అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15 వరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని తెలిపారు, ప్రజాలతో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 14,644 మంది లబ్ధిదారులకు (80, 65,68,872 )ఎనభై కోట్ల అరవై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెభై రెండు రూపాయలు రైతులకు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, అధికారులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, మహిళ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

# ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన కలెక్టర్ డా. సత్య శారదా





వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వేరుశనగ క్రయ విక్రయాలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా గురువారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న వేరుశనగ లావాదేవీలను, క్రయవిక్రయాలను ప్రత్యేకంగా చూసిన అనంతరం మార్కెట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా వేరుశనగ ధర, మార్కెట్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద రావు, మార్కెట్ కార్యదర్శి నిర్మల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణ మాఫీ పై బ్యాంక్ అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష





**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అమలుపై అన్ని బ్యాంకుల అధికారులతో గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని ఐదు నియోజకవర్గాల్లో లక్ష రూపాయలు లోపు రుణాల మాఫీ క్రింద 28018 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఈరోజు గుర్తించిన లబ్ధిదారులందరికీ తమ యొక్క బ్యాంక్ అకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమవుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్ని బ్యాంకుల అధికారులు రుణమాఫీ డబ్బులను రైతులకు అందించాలని మరే ఇతర రుణములకు ఈ డబ్బులను నిలుపదల చేయరాదని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతులు రుణమాఫీ పథకం డబ్బులను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రుణమాఫీ పథకం కింద భూమి కలిగి ఉన్న రైతు ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. 12-12-2018 వ తేదీన లేదా ఆ తర్వాత మంజూరు అయినా లేక రెన్యువల్ అయినా రుణాలకు మరియు 09-12-2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా ఈరోజు లక్ష రూపాయల లోపు రుణాలు అన్నీ మాఫీ అవుతాయని తెలిపారు. పంట రుణమాఫీ పథకం గురించి సందేహాలు, ఇబ్బందుల పరిష్కారానికి పరిష్కార విభాగము ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు తమ ఇబ్బందులను ఈ పరిష్కార విభాగంలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనిలో భాగంగా హెల్ప్ డెస్క్ నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. రాజేశ్వర్ జూనియర్ అసిస్టెంట్ 7416442798 మరియు అశోక్ కుమార్ వ్యవసాయ అధికారి 9550226672 సంప్రదించి రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి మరియు అన్ని బ్యాంకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**-మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్**



**తరంగాలు/అడవిదేవులపల్లి :**

రైతు దేశానికీ వెన్నెముక అని ....ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలానే దృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థికంగా సహకారం అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ అన్నారు. గురువారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సంబరాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రైతును రాజు గా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరింత అండగా నిలుస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బాలు నాయక్, మండల నాయకులు బండి నాగేశ్వరావు, బండి నరసింహ రావు, పసుపులేటి అజయ్ పిల్లి చిరంజీవి, బోదుపల్లి నారాయణ, హనుమా నాయక్, నక్క వెంకటేశ్వర్లు, పాతలోతు వినోద్, సతీష్ రెడ్డి,లాలు నాయక్,మాజీ సర్పంచ్ బాల నర్సయ్య, అనెబోయిన మల్లికార్జున కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, రైతులు తదితరులు పాల్గున్నారు.

# రైతులకు రుణమాఫీ మాట ఇచ్చి నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం




**-తెలంగాణ లో రైతులకు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం**
**-సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన**
**-తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం రోజు వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో సందర్భంగా ప్రజలకు రైతులకు చెప్పడం జరిగింది.అందులో భాగంగా గురువారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం అయింది. మొదటి విడతగా రైతులకు లక్షలోపు రుణమాఫీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 57 వేల 129 మంది రైతులకు 249 కోట్ల 61 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆగస్టు 15 నాటికి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించే సందర్భంగా గ్రామ గ్రామాలలోని రైతులు సంతోషాలతో సంబరాలను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షరుణమాఫీ చేస్తున్న సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి కి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగం తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్లు,పాక్స్ చైర్మన్లు డైరెక్టర్లు,బ్యాంక్ ఉద్యోగులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

**-ముఖ్యఅతిథిగా మట్టేవాడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

గిర్మాజిపేట, కొత్తవాడ ఆటోనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం నాగమణి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మట్టేవాడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి పాఠశాలలోని 8, 9వ తరగతి చదువుతున్న 115 మంది విద్యార్థిని విద్యార్థులకు తన చేతుల మీదుగా ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ ను పంపిణీ చేశారు. అదేవిధంగా పదో తరగతి చదువుతున్న 43 మంది విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కోసం రూ.4 వేల నగదును అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా వెలుగొందాలంటే విద్య ఒక సాధనమని, దాని కోసం విద్యార్థులందరూ ఇష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు అదేవిధంగా భవిష్యత్తులో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరాల దృష్ట్యా నా శక్తి మేరకు సహాయ సహకారాలను అందించగలనని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,సీనియర్ ఉపాధ్యాయులు భూపాల్,బుచ్చి రెడ్డి,దుర్గం రవి,అప్సర్,సరోజినీ దేవి,శకుంతలా దేవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు ప్రతినిధి/వర్దన్నపేట:**

ఇటీవల మరణించిన మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బియ్యం అందజేశారు.వర్దన్నపేట పట్టణానికి చెందిన తోట జనార్దన్ ఇటీవల గేదె పొదవడంతో మృతి చెందాడు.గురువారం వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వర్దన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందజేశారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమ్మెట సుదీర్ గౌడ్,నాయకులు సిలువేరు శ్రీధర్, ఐత ప్రవీణ్ కుమార్,మహ్మద్ అన్వర్,వంశీ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము





**-రైతు రుణమాఫీ - 2024, నిధుల విడుదల కార్యక్రమం**

**తరంగాలు /మహబూబాబాద్**

గురువారం సాయంత్రం రైతు రుణమాఫీ - 2024, నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా అన్ని జిల్లాల రైతు వేదికల్లో ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, కలెక్టర్లు, రైతులతో వర్చువల్ విధానం (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడి, రైతు రుణ మాఫీ పథకాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో మొదటి విడత కింద రూ. లక్ష లోపు రుణ మాఫీ సొమ్మును రైతుల ఖాతాల్లోకి జమ చేశారు,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా (577) రైతు వేదికల్లో ఈ రైతు రుణ మాఫీ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టుకున్నామని అన్నారు. ప్రభుత్వం మాట ఇస్తే శిలాశాసనం అని వ్యాఖ్యానించారు. నా జీవితంలో ఈ రోజు ఎప్పటికీ గుర్తుండిపోయే మరపురాని రోజు అని తెలిపారు.

# గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం

**-నీరుకుల్ల రైతు వేదికలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలోని రైతు వేదికలో రుణ మాఫీ పొందుతున్న రైతులతో జరిగే అధికారిక సమావేశంలో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ...2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు.పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీఆర్ రూ.28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు.ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పాం.ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారు ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు.పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు.గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం.రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు.రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యత.ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలి.వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా ఉండాలి.నా జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని గురువారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నాం అన్నారు.రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్ళనున్నాయి.నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తాం.ఆగస్టు లో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తాం.ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదని,అందుకే ఏకమొత్తంలో రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నాం.రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ.2లక్షల రైతు రుణమాఫీ దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లో సంక్షేమానికి రూ.30వేల కోట్లు ఖర్చు చేసింది అని అన్నారు.


## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



తరంగాలు ప్రతినిధి/జఫర్గడ్: మండల కేంద్రంలో ఫాక్స్ చైర్మెన్ తీగల కరుణాకర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ టాపాకులు కాల్చి చెట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సందర్భంగా ప్రజలకు రైతులకు చెప్పడం జరిగింది. అందులో భాగంగా గురువారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుంది మొదటి విడతగా రైతులకు లక్ష రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆగస్టు 15 నాటికి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ కర్ణాకర్ రావు, ఎమ్మార్వో ఆంజనేయులు, బిక్షపతి,రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ కనకయ్య, నాయకులు రాజేష్ నాయక్, ఇల్లందుల శ్రీనివాస్, పుల్ల మోహన్ రావు, ఎడ్ల వెంకటస్వామి, ప్రభుత్వ అధికారులు ఏ ఈ ఓస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు అనిల్, రాజు, రాడపాక డానియల్, జ్యోతి యాకయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి అండగా యువ నేతాజీ ఫౌండేషన్

**-లివర్ సమస్యతో బాధపడుతున్న పుప్పాల నవ్య కు మెరుగైన వైద్యం కోసం 30వేల రూపాయలు ఆర్థిక సహాయం.**



తరంగాలు ప్రతినిధి/వరంగల్: యువ నేతాజీ ఫౌండేషన్, వరంగల్ వారి ఆధ్వర్యంలో స్తంబంపల్లి గ్రామం , ఖిలా వరంగల్ మండలం , వరంగల్ జిల్లా కు చెందిన పుప్పాల నవ్య లివర్ సమస్యతో బాధపడుతు కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు చికిత్స పొందుతుంది. పుప్పాల నవ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగుగాలేనందున , ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , బొట్టు కమలాకర్ , మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోల్ల రాజేంద్ర ప్రసాద్ తన వాట్సప్ సోషల్ మీడియా ద్వారా వీరి కుటుంబానికి సహాయం చేయవలసిందిగా కోరడంతో దాతలందరి సహకారంతో ముఖ్యంగా రక్తదాతలు , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు , వరంగల్ పోలీస్ శాఖ వారి సహకారంతో సేకరించిన 30 వేల రూపాయలు పుప్పాల నవ్య కు మెరుగైన వైద్యం కోసం వారి తల్లిదండ్రులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోల్ల రాజేంద్ర ప్రసాద్ , పొన్నగంటి నాగరాజు,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ఉప్పరపల్లి రాజ్ కుమార్,రామకృష్ణ,బొట్టు వినయ్,బొట్టు చింటు,సుభాష్,కన్నె నరేష్ - మహేశ్వరి,రాము,మహేష్ , నగేష్,చిరంజీవి,భాస్కర్ , ఆంజనేయులు,రాజు,సూర్య ప్రకాష్,మనీష్ జైన్,శ్రీనివాస్ , వీరేందర్,ప్రదీప్ కుమార్,వీరన్న , శ్రీకర్,మానస,అశోక్,అనిల్,రఘు , కుమార్,ఉస్మాన్,రాజేష్,వినోద్ కుమార్,నాగరాజు,అబ్దుల్ వహీద్ , రవీందర్,సంతోష్,మనోరంజన్ , కేతన్,సాయి విశాల్ , వెంకటరమణ,సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ప్రసాదాన్ని పంపిణీ చేసిన


**-ఉప్పల శ్రీనివాస్ గుప్త**



ఎల్బీనగర్ తరంగాలు: సాయిబాబా ఆశీస్సులు అందరి మీద ఉండాలని ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు గురువారం ఉప్పల శ్రీనివాస్ గుప్త , ఉప్పల స్వప్న , ఉప్పల సాయి తేజ ,ఉప్పల సాయి కిరణ్ గురువారం ద్వాదశి సందర్భంగా సాయిబాబా ప్రసాదాన్ని నాగోల్ లోని తన నివాసంలో అందరికీ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం సందర్భంగా సాయి బాబా ప్రసాదాన్ని అందరికీ ఇవ్వడం జరిగిందని ఆ సాయి బాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# రైతు రుణమాఫీ ఒక చారిత్రాత్మక నిర్ణయం ప్రజాపాలనలో మరో సంచలనం

**-ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ**
**కాంగ్రెస్ పార్టీ ప్రతి అడుగు రైతుల సంక్షేమం కోసమే**
**ఏకకాలంలో రుణ మాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే**
**-దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని సాహసం తెలంగాణ కాంగ్రెస్ చేసింది**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

రైతన్నల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,బ్యాంకుల రుణాన్ని ఏక కాలంలో మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టు బడి రైతన్నలకు రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలను రైతులు, ప్రజలు విశ్వసించడం లేదంటూ ఆయన విమర్శించారు. గురువారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద, వరంగల్ పశ్చిమ శాసనసభ్యు లు నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభి షేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, తెలం గాణ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ చేసిన ప్రకటన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయలు పంట రుణమాఫీ చేస్తామన్న హామీ మేరకు, గురువారం మొదటి విడత లక్ష రూపాయల పంట రుణాలు తీసుకున్న రైతు ఖాతాల్లో నిధులు జమ చేయ బోతున్న సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకునే, ఏకైక పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ ప్రతి అడుగు రైతుల సంక్షేమం కోసమే అని, ఇది ప్రజాపాలనలో మరో సంచలనం అని, ఏకకాలంలో రుణ మాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని, దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని సాహసం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, రైతు రుణమాఫీ ఒక చారిత్రాత్మక నిర్ణయం అని, ప్రతికాంగ్రెస్ కార్యకర్త సగర్వంగా సంబురం చెయాల్సిన సందర్భం ఇదని హస్తం బంధువులంతా అన్న దాత బాంధవులై జరపాల్సిన పండుగ రైతురుణ మాఫీపథకం సోనియమ్మ దీవెనవల్ల తెలంగాణ రాష్ట్ర రైతాంగం పండగ చేసు కుంటుంది అని తెలియజేసి రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్ర మార్క లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, కార్పొరేటర్లు తోట వెంకన్న, పోతుల శ్రీమన్, విజయ శ్రీ రజాలి, మామిళ్ళ రాజు యాదవ్, ఈ.వి. శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజిత్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్ నియోజకవర్గం అధ్యక్షులు కోడిపాక గణేష్, మాజీ కార్పొరేటర్లు వీరగంటి రవీందర్, బోడ డిన్న, చీకటి అనంద్, నెక్కొండ కిషన్, సీనియర్ నాయకులు నలబోలా సతీష్ అంకుష్,పులి రాజు, హస్టర్, శ్రీధర్, బొంద్యాలు, కరుణాకర్, రవి. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్యనాయకులు, కాజీపేట పట్టణ సీనియర్ నాయకులు,ముఖ్యనాయకులు, మహిళ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, బీసీ సెల్, ఎసి సెల్, మైనార్టీ సెల్, నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

**-రుణ మాఫీ పొందుతున్న రైతన్నలకు అభినందనలు**
**-రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపిన జంగా**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ రెండు లక్షల రుణమాఫీలో భాగంగా నేడు లక్షలోపు ఉన్న రైతులకు అకౌంట్లోకి రుణమాఫీ డబ్బులు వేస్తున్న శుభ సందర్భంగా సీఎం చిత్రపటానికి వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మడికొండ గ్రామం లో రైతులు,నాయకులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హనుమకొండ కలెక్టర్,స్టేట్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డివర్ధన్నపేట నియోజకవర్గం మడికొండ రైతు వేదిక లో రైతు రుణ మాఫీ సంబురాలలో పాల్గొన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అండ్ గ్రోవర్స్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా

**-రాఘవ రెడ్డి అనంతరం ఛైర్మెన్ మీడియా తో మాట్లాడుతూ**

ప్రగతి పథం.సకల జనహితం.మన ప్రజా ప్రభుత్వం వ్యవసాయం దండగ కాదు పండగ అని మరోసారి రుజువు చేసిన పార్టీ మన కాంగ్రెస్ పార్టీ నాడు 2004 లో ఏకాకాలం లో 1 లక్ష రూపాయలా రుణమాఫీ,నేడు మళ్లీ 2024 లో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు.గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులందరికీ ఒకే విడతలో రుణమాఫీ అన్నం పెట్టే రైతును అప్పుల ఊబి నుండి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే ఒక బహత్తర సాహసం "రైతు రుణమాఫీ పథకం"గురువారం రూ.లక్ష వరకు ఉన్న రుణాలు మాఫీ నెలాఖరులోగా లక్షన్నర వరకు ఉన్న రైతు రుణం మాఫీ.వచ్చేనెలలో రూ.2లక్షల వరకు రైతు రుణాలు మాఫీ నేడు రెండు లక్షల రుణమాఫీ పథకం కింద ఉమ్మడి వరంగల్ జిల్లా లోని 49,765 మంది రైతులకు లబ్ది చేకూరుతుంది రెండు లక్షల రుణమాఫీ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించబోతున్నారన్నారు.దేశ చరిత్రలో ఒకేసారి 31 వేల కోట్ల రైతురుణమాఫీ చేసిన రికార్డు మన ప్రభుత్వం సొంతం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పై అసత్య ప్రచారాలు చేసిన బి ఆర్ ఎస్,బీజేపీ నాయకులారా ఇప్పటకైనా బుద్ది తెచ్చుకోండి కాంగ్రెస్ మాట ఇస్తే తప్పకుండా చేస్తుందని,హరీష్ రావు గతం లో సవాల్ చేసిన ప్రకారం ఎమ్మెల్యే పదవకి త్వరగా రాజీనామా చేయాలన్నారు.

# నర్సింహులపేటలో ఘనంగా రైతు సంబరాలు

**-రైతు రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్**



**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**

కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ కుటుంబం ఇచ్చిన మాట నిలబెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే ఆసాదరణ విషయమని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనకాల రమేష్ అన్నారు. గురువారం రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపుమేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి అంబేద్కర్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ చరిత్ర చాలా గొప్పదని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ మాట తప్పే ప్రసక్తే లేదని దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని ఆయన కొనియాడారు. తెలంగాణ రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 లోపు మిగతా సొమ్ము కూడా రుణమాఫీ ఖచ్చితంగా జరుగుతుందని వారు దిమా వ్యక్తం చేశారు. వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వారన్నారు. ఇంకా బిఆర్ఎస్ నాయకులు భ్రమలో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక నిందలు వేయడం తగదని హరీష్ రావు మాట ప్రకారం రాజీనామా చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి సోమిరెడ్డి డైరెక్టర్ రజనీకాంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల మండల అధ్యక్షులు గుండ గాని వెంకన్న గౌడ్, మహబూబ్ ఖాన్ దస్రు నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీనివాస్ రమేష్ విజయల్ రెడ్డి పల్లెల శ్రీనివాస్ రావువర్కింగ్ ప్రెసెండింట్ రామకృష్ణ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్ గౌడ్ కిసాన్ సెల్ బొబ్బ అశోక్ రెడ్డి విధ గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ ఉప్పలయ్య మల్లయ్య మధుకర్ రెడ్డి శ్రీనివాస్ అనిల్ నాయక్ నరేష్ వీరన్న రమేష్ వెంకన్న రాజేందర్ నాయక్ కాంగ్రెస్ నేతలు తోట సురేష్ దోమల యాదగిరి అనిల్ కుమార్ యాదవ్ ముకేష్ కొంపల్లి యాకన్న శ్రీను వీరన్న మాయిపల్ రెడ్డి ప్రతాప్ నరేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ మండలంలో కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞత రైతు ర్యాలీ



**వెల్దండ తరంగాలు:**

రైతన్నలకు వరంగల్ వేదికగా మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం.. గురువారం నాడు లక్షరూపాయల వరకు ఉన్న రుణాలు మాఫీ తొలి రోజు 11.50 లక్షల కుటుంబాలకు రుణమాఫీ ఇప్పటికే రూ. 7 వేల కోట్లకు పైగా బ్యాంకు ఖాతాల్లో జమ.రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన రెండు లక్షల రుణ మాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి గారికి మండల కేంద్రంలో కృతజ్ఞత బైక్ ర్యాలీ చేపట్టి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రాణాలు పోతుంటే చూస్తూ ఊరుకోమ్

**-నేషనల్ హైవే 563 లో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను (బ్లాక్ స్పాట్స్) సైట్ మేనేజర్ కిరణ్ తో కలిసి సందర్శించిన తొర్రుర్ సీఐ సంజీవ,తొర్రుర్ ఎస్.ఐ జగదీష్, దంతాలపల్లి ఎస్.ఐ రాజు**



**తరంగాలు /మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ఆదేశాలమేరకు తొర్రుర్,దంతాలపల్లి,మరిపెడ పోలీస్ స్టేషన్స్ పరిధిలో ఉన్న జాతీయ ప్రధాన రహదారి 563 సుమారు 45 కిలోమీటర్లు ప్రధాన రహదారి పై ఏర్పడిన క్రాక్స్, గుంతలను తొర్రుర్ సీఐ సంజీవ గారు, తొర్రుర్ ఎస్.ఐ జగదీష్, దంతాలపల్లి ఎస్.ఐ రాజు మరియు సైట్ మేనేజర్ కిరణ్ తో కలసి సందర్శించారు. జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారడం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగి గుంతలు పుడ్చే కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామాల శివారులో రోడ్డు కటింగ్ చేసి వదిలివేయడంతో ప్రమాదకరంగా మారి రాత్రివేళ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ సందర్భంగా తొర్రుర్ సీఐ మాట్లాడుతూ....

జాతీయ ప్రధాన రహదారి 563 పై మొత్తం 40 కి పైగా ప్రమాదల ప్రదేశాలు గుర్తించామని అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరాకు జాతీయ రహదారి సైట్ మేనేజర్ కిరణ్ తో కలసి 45 కిలోమీటర్లవరకు ఉన్న రోడ్డును సందర్శించి పరిశీలించడం జరిగిందని అన్నారు.రహదారిపై నిర్మాణ పనులు,ప్యాచ్ వర్క్ మారమ్మతులు చేపట్టాలని సైట్ మేనేజర్ తో మాట్లాడటం జరిగిందని అన్నారు.

# వెల్దండఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కురుమూర్తి



**వెల్దండ తరంగాలు:**

వెల్దండ మండలంలోని పోలీస్ స్టేషన్ ఇటీవల లంచం తీసుకుని సస్పెండ్ అయిన ఎస్సై స్థానం లో కొత్తగా విధులు నిర్వహించిన ఎస్సై ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన కురుమూర్తి ,సిఐ విష్ణువర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన నూతన ఎస్సైబికోడేరులో ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న కురుమూర్తి బదిలీపై వెల్దండ ఎస్సైగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా సిఐ కార్యాలయంలో సీఐ విష్ణువర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చానందించారు.పోలీసు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# రైతన్నలతో ఉత్సవాల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి- బి ఎల్ ఆర్







**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతు రుణ మాఫీ నిధుల విడుదల చేసిన సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో 12975 మంది రైతుల రుణ మాఫీ కావడంతో మిర్యాలగూడ నియోజకవర్గ రైతులతో కలసి సంబురాలు చేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ మిర్యాలగూడ మండల కార్యాలయంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రైతులతో కలసి ట్రాక్టర్ నడుపుతూ రైతుల్లో ఉత్సాహాన్ని పెంచారు.. అనంతరం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి , రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.. అనంతరం ర్యాలీగా వెళ్లి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు... అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతుల రుణ మాఫీ చేసి మరో సారి మాది రైతు ప్రభుత్వం అని నిరూపించాము ... ఇంకా రానున్న ఆగస్టు 15 వరకు 2 లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని.. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, రైతుల ప్రభుత్వం పరిపాలన చేస్తుందని అన్నారు... అదేవిధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని లిమిర్యాలగూడ , దామరచర్ల, వేములపల్లి, అడవిధేవులపల్లి , మాడుగులపల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ..

# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

**-రైతులకు ఇబ్బంది లేకుండా,జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తరంగాలు /మహబూబాబాద్**

గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు వ్యవసాయ, సహకార, బ్యాంకర్స్,లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలు గురించి సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, జిల్లాలో 27, వేల 249, మంది రైతు కుటుంబాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు,తేదీ . 12డిసెంబర్,2018, లేదా ఆ తరువాత మంజూయిన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09-డిసెంబర్, 2023, తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని,మొదటి విడత 1, లక్ష వరకు,రెండవ విడత 1,లక్షల 50 వేల వరకు, మూడవ విడత 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు, ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసిల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు, జిల్లాలోని సుమారు (62) బ్యాంకులు, సహకార శాఖ (6) బ్యాంకులు, (18 ) సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని, ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు,ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో భాగంగా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయంలో (గ్రీవెన్స్ సెల్), ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు , జి సుమలత, ఏఎస్ఓ, 7036081844,సుధాకర్, 9959493403, అరవింద్, 9381097902, ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ నెంబర్లో సంప్రదించాలని సూచించారు, ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడి కె.అభిమన్యుడు, డిసిఓ సత్యనారాయణ, ఎల్డిఎం మూర్తి, జిల్లా నోడల్ అధికారి జి.సారయ్య ,బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**